రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 99. ఓంకార నిలయా ఆగమ హృదయా

ప॥ ఓంకార నిలయా ఆగమ హృదయా - షిరిడి నివాసా ప్రభు సాయీశా

నీ చరణ కమలాల నిలచినామయా - మా పామరత బాపి కాపాడవయ్యా ॥ఓంకార॥

చ॥1 ఆత్మవేదన అంతం చేయగ - అవతరించిన ఆపద్బాంధవా

రాళ్ళలో రాగాలు పలికించు స్వామీ - ఈ పేద గుండెలో నిలచిపోవేమి ॥ఓంకార॥

చ॥2 కరుణార్ద్ర నయనాల కాపాడుతావంట - పరమాప్త వచనాల పలకరిస్తావంట

సేవా భావనము సకలార్థ సారమని - ముక్తి పథమ్మును దయచేసినావయ్య ॥ఓంకార॥

చ॥3 నీ నామ స్మరణమే మాకు జీవనం - షిరిడీయే మాకిల సకల నాకము

నిలచెను మాకై ఈ అవతారం - నిరతము నీవే నడిపించు దైవం ॥ఓంకార॥